క్లుప్తంగా...

నేడు అల్వాల్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా

అల్వాల్: అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చిన టీఆర్ఎస్ పాలకులు ఆ విషయాన్నే మరచిపోయారని ప్రభుత్వ వైఖరికి నిరసనగా గురువారం అల్వాల్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏ-బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు నందికంటి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

బకెట్ డ్రైనేజీ క్లీనింగ్ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మేకల సునీత యాదవ్

గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్‌ను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ అన్నారు. బుధవారం ఆమె డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూనగర్‌లో నిర్వహించిన బకెట్ డ్రైనేజీ క్లీనింగ్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ. దివ్యజ్యోతి, నాయకులు మేకల రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అధిక వడ్డీ పేరుతో మోసం

అల్వాల్: రూ.3 వేలు చెల్లిస్తే 6 నెలల తర్వాత రూ. 40 వేలు ఇస్తానని ఇస్తామని డబ్బులు వసూలు చేసి తప్పించుకుని తిరుగుతున్న స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులపై నేరేడ్‌మెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ నాగరాజు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. సప్తగిరి కాలనీలో ప్రకాశం జిల్లాకు చెందిన కోల ఏసు జర్నీ ఫౌండేషన్ సొసైటీ, జర్నీ ఎంటర్ ప్రైజెస్ పేరుతో ఎన్‌జీవో సంస్థను ఏర్పాటు చేశాడు. అందులో చేరిన సభ్యులు రూ.3 వేలు చెల్లిస్తే 6 నెలల తర్వాత రూ.40 వేలు చెల్లిస్తామని ఆశజూపి దాదాపు 400 వందల మంది నుంచి డబ్బులు వసూలు చేశాడు. తిరిగి డబ్బులు చెల్లించకుండా తప్పించుకుతిరుగుతుండటంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో పోలీసులు కోలా ఏసుతో పాటు పవన్, రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వీధి వ్యాపారుల కల నెరవేరుస్తాం

మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి



దరఖాస్తులు స్వీకరిస్తున్న మేయర్ తదితరులు

మేడిపల్లి: ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా , వీధి వ్యాపారుల జీవనోపాధి దెబ్బ తినకుండా పీర్జాదిగూడ నగర పరిధిలోని పలు ప్రాంతాల్లో స్ట్రీట్ వెండర్ జోన్స్ ఏర్పాటు చేశామని మేయరు జక్కా వెంకట్‌రెడ్డి అన్నారు. ఇకపై వారాంతపు సంతలను ఏర్పాటు చేయకుండా ప్రతిరోజు కేటాయించిన స్టాల్స్‌లోనే తాజా కూరగాయలు, ఆకుకూరలు, పూలు, పండ్లు మొదలైన క్రయవిక్రయాలు కొనసాగేలా దుకాణాల ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం బుద్దానగర్ కమ్యూనిటీహాల్‌లో వీధి వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నగర పరిధిలో సమీకృత వెజ్-నాన్‌వెజ్ మార్కెట్‌ను నిర్మించేందుకు ముఖ్యమంత్రి రూ.7.5 కోట్లు మంజూరు చేశారన్నారు. ఇందులో 120 దుకాణాల సముదాయంతో కూడిన మార్కెట్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని త్వరతోనే అందుబాటులోకి తెస్తామన్నారు. వీది వ్యాపారులకు పునరావాసం కల్పించాలనే లక్ష్యంతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పాలక మండలి వీధి విక్రయ సముదాయాల జోన్‌లను ఏర్పాటు చేసిందన్నారు.
వీటిని అర్హులైన వారికి అందించాలనే ఆశయంతో నగరంలో ముందుగానే వీధి వ్యాపారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులను జారీ చేయడంతో పాటు స్టాల్స్ కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. కమిషనర్ వంశీకృష్ణ మాట్లాడుతూ స్ట్రీట్ వెండర్ జోన్స్‌లో దుకాణాలను నిజమైన వీధివ్యాపారులకు అందజేస్తామన్నారు.బినామీలు, అద్దెకులకు వీటిని ఇస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఇందుకోసం పాలక మండలి సభ్యులు, వీధి వ్యాపారులతో కమిటీని ఏర్పాటు చేసి వారి సూచనల మేరకు అర్హులకు స్టాల్స్ కేటాయిస్తామన్నారు. ఈ సందర్భంగా వీధి వ్యాపారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ , కార్పొరేటర్లు మద్ది యుగెందర్ రెడ్డి,అమర్ సింగ్, నవీన్‌రెడ్డి, కొడె పోచయ్య, కొల్తూరి మహేష్, ప్రసన్న లక్ష్మి, సుమలత, ఎంపల్లి అనంత రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు, నాయకులు పప్పుల అంజిరెడ్డి, చెరుకు పెంటయ్య, డీఈఈ శ్రీనివాస్, జానకి, జ్యోతి రెడ్డి పాల్గొన్నారు.

కుల సంఘాల అభివృద్ధికి కృషి



నూతన కమిటీ సభ్యులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

హబ్సిగూడ: కుల సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. చిలుకానగర్ డివిజన్ మాల సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు బుధవారం హబ్సిగూడలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కుల సంఘాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. సంఘం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు అల్లిబిల్లి మహేందర్, ప్రధాన కార్యదర్శి బెజ్జం రవికుమార్, ఉపాధ్యక్షులు మాస దామోదర్, కోశాధికారి కొండ్ర కనకరాజు, సలహాదారులు రాములు, రామ్‌నర్సయ్య, పురుషోత్తం, కృష్ణ, ఆంజనేయులు, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, ఉపకోశాధికారి పోచయ్య, కార్యవర్గ సభ్యులు బాబరావు, రామకృష్ణ, శ్రీనివాస్, నరేష్, సాయి కిరణ్, భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాలా పనులు వేగవంతం చేయండి



మల్కాజిగిరి: నాలా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ అధికారులకు సూచించారు. బుధవారం నాలా పనులను ఆయన పరిశీలించారు. అనంతరం దుర్గానగర్‌లో రూ 7 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో అలసత్వం వద్దని వర్షాకాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పనులు వేగవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అజయ్,గిరి,ఏఈ దీపక్, విఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో సంకటహర చతుర్థి పూజలు



కానాజీగూడలోని మరకత శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

అల్వాల్/గౌతంనగర్: కానాజీగూడలోని మరకత శ్రీ లక్ష్మి గణపతి దేవాలయంలో బుధవారం సంకటహర చతుర్థి సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, స్వామివారికి అభిషేకాలు, అలంకరణ, 32 ఔషధీకృత ద్రవ్యాలతో విశేష అభిషేకం, లక్ష్మీ గణపతి మూల మంత్రం శ్రీ మహాలక్ష్మీ హోమం నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రీ తెలిపారు. అన్న ప్రసాద విరాళాలు ఇవ్వదలచిన భక్తులు ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో వడియా సంజయ్‌కుమార్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విజయ గణపతి ఆలయంలో అన్నదానం..

అల్వాల్‌లోని విజయ గణపతి ఆలయంలో సంకటహర చతుర్థి పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం లారీ అసోషియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అశోక్‌యాదవ్, గోవర్ధన్ రెడ్డి, నర్సింగ్‌రావు, జయసింహాగౌడ్, షంషీర్, సురేందర్‌రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గౌతంనగర్‌లో...

గౌతంనగర్ డివిజన్ పరిధిలోని పలు ఆలయాల్లో చంకటహర చతుర్థి పూజలు ఘనంగా నిర్వహించారు. ఉత్తంనగర్ దుర్గా జ్యోతిష్యాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించినట్లు నిర్వాహకులు మూగు నాగరాజు శర్మ తెలిపారు.

గోశాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి..



చర్లపల్లిలో గోశాల ప్రారంభం

కుషాయిగూడ: చర్లపల్లి, ఈసీనగర్ విజయ గణపతి ఆలయంలో ఏర్పాటు చేసిన గోకులం గోశాలను బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోమాతను పూజిస్తే ముక్కోటి దేవతలను పూజించిన పుణ్యం దక్కుతుందన్నారు. స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి గోశాల ప్రారంభోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, నేతలు జొండ్ల ప్రభాకర్‌రెడ్డి, నాగిళ్ల బాల్‌రెడ్డి, గిరిబాబు, అనిల్ ముదిరాజ్, బొడిగె ప్రభుగౌడ్, గంప కృష్ణ, సత్యనారాయణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఉస్మానియా ఆస్పత్రికి మూడు అంబులెన్స్‌లు విరాళం



అంబులెన్స్‌లను ప్రారంభిస్తున్న వాయిత్ టర్బో కంపెనీ ఎండీ

మల్లాపూర్: వాయిత్ టర్బో కంపెనీ ఆధ్వర్యంలో రూ.72 లక్షల విలువైన మూడు నూతన అంబులెన్స్‌లతో పాటు పరికరాలను ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి, నైస్ ఫౌండేషన్, నిర్మాన్ ఆర్గనైజేషన్‌కు బుధవారం కంపెనీ ఎండీ కలుస్ మైఎర్స్ చేతుల మీదుగా అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ... సేవా దృక్పథంతో మూడు అంబులెన్స్‌లతో పాటు పరికరాలను అందజేశామన్నారు. కార్యక్రమంలో కంపెనీ వైస్ ప్రెసిడెంట్ వీసీఎంరావు, హెచ్ఆర్ అడ్మిన్ మనీష్ ఫౌజ్, ఇంద్రజా, వెంకటరామారావు, మహేష్, యూనియన్ ప్రతినిధులు యూనియన్ ప్రతినిధులు సత్యంగౌడ్, కుసుంబ నర్సింగ్‌రావు, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యా బోధన



బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న డీఈఓ విజయకుమారి

అల్వాల్: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ విద్యా బోధన అందిస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి విజయకుమారి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె నేరేడ్‌మెట్‌లోని ప్రాథమిక పాఠశాల శ్రీ సాయి నగర్, అంబేద్కర్‌నగర్ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కిషన్, ఇబ్రాహిం, దేవిజ్యానాయక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్

కుషాయిగూడ: మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరుతూ బుధవారం జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్‌కు కార్పొరేటర్ ప్రభుదాస్ వినతిపత్రం అందజేశారు. డివిజన్ పరిధిలోని ఓల్డ్ మీర్‌పేట్ హనుమాన్ ఆలయం నుంచి అన్నపూర్ణకాలనీ వరకు ఆర్‌సీసీ బాక్స్ డ్రైన్‌తో పాటు, పలుకాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కమిషనర్ సానుకూలంగ స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి నిధులు మంజూరయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారని ప్రభుదాస్ తెలిపారు.



బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలి



నిరసన తెలియజేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు

మల్కాజిగిరి: రెజ్లర్ల పై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్‌సింగ్‌ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం మల్కాజిగిరిలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి నర్సింగరావు మాట్లాడుతూ భారత దేశ కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన రెజ్లర్లపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వడం దారుణమన్నారు. మహిళల పట్ల బీజేపీ వైఖరికి ఈ సంఘటన నిదర్శనమన్నారు. రెజ్లర్లకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని పార్టీ ఆదేశాల మేరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సరోజ, నాగమణి, మేఘమాల, శ్రీనివాస్, లక్ష్మణ్, అరుణ్, మంజుల, లతా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో..

ఉప్పల్ రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఉప్పల్ చౌరస్తాలో ఆందోళన చేపట్టారు. మహిళా రెజ్లర్లకు మద్దతుగా దేశవ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో వెంకన్న, ఐద్వా మహిళా సంఘం కార్యదర్శి వినోద, ఉర్మిళ, ఆంజనేయులు, స్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న బోదాసు లక్ష్మీనారాయణ

మల్లాపూర్: అనారోగ్యంతో బాధపడుతున్న మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మర్రిగూడకు చెందిన తునికి కొమరయ్య గౌడ్‌కు బుధవారం సామాజిక వేత్త, బీఆర్ఎస్ నేత బోదాసు లక్ష్మీనారాయణ రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో తునికి నరేష్, బుసాని రఘు, శ్రీనివాస్, నరసింహ, కిషోర్, సాంబయ్య, బాలరాజ్, దత్తు, ప్రభు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం



కుషాయిగూడ: పెద్ద చర్లపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



'టీం సాయి స్పోర్ట్స్' పోస్టర్ ఆవిష్కరణ



అల్వాల్: దేశంలో నరేంద్ర మోదీ 9 ఏళ్ల సుపరిపాలనను పురస్కరించుకుని మల్కాజిగిరి, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో బీజేవైఎం జాతీయ నాయకుడు సాయిప్రసాద్ ఆధ్వర్యంలో ‘టీం సాయి స్పోర్ట్స్’ ఉత్సవ్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సాయిప్రసాద్ తెలిపారు. బుధవారం అల్వాల్‌లో స్పోర్ట్స్ ఉత్సవ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. జూన్ 10, 11 తేదీలలో మల్కాజిగిరి లక్ష్మీసాయి గార్డెన్స్‌లో వాలీబాల్, తిరుమలగిరి ఫుట్‌బాల్ గ్రౌండ్స్‌లో ఫుట్‌బాల్, జూన్ 17,18 తేదీల్లో వెంకటాపురం ట్యాంక్ గ్రౌండ్‌లో బాక్స్ క్రికెట్, జూన్ 24, 25 తేదీల్లో మచ్చబొల్లారం స్పోర్టివ్ ఇండోర్ అకాడమీలో బ్యాడ్మింటన్, జూలై 1, 2వ తేదీల్లో తిరులగిరిలోని నిక్స్ క్లబ్‌లో స్నూకర్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు దాదాపు రూ. 42 లక్షల నగదు బహుమతులు అందజేస్తామన్నారు. మల్కాజిగిరి, కంటోన్మెట్ నియోజకవర్గాలకు చెందిన యువత ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్, నాయకులు వికే, మహేష్, శ్రీనివాస్ ముదిరాజ్, మణిరత్నం తదితరులు పాల్గొన్నారు.

సామూహిక అన్న ప్రాసన



సామూహిక అన్న ప్రాసన నిర్వహిస్తున్న దృశ్యం

శామీర్‌పేట్: చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని అంగన్‌వాడీ టీచర్ సునీత అన్నారు. మూడుచింతలపల్లి మండలం, ఉద్దమర్రి గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో బుధవారం సామూహిక అన్న ప్రాసనలు, సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మీ, నారణి, లావణ్య, మౌనిక పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణానికి భూమి పూజ



కుషాయిగూడ: చర్లపల్లి డివిజన్, ఇందిరా గృహకల్ప కాలనీలోని శివాలయ నిర్మాణానికి బుధవారం భూమి పూజా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు హోమాలు చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ మేయర్ బొంతు రాంమోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, బీఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు రాగిడి లక్ష్మారెడ్డి, మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220376 9912220571
9912225470 9505507657